ప్రజాశక్తి
బుధవారం 28 జూన్ 2023 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

కొండెక్కిన కూరగాయలు

- ఆకాశాన్నంటిన ధరలు
- ఘాటెక్కిన మిర్చి
- భారీగా పెరిగిన 'అల్లం'
- దడ పుట్టిన క్యారెట్, టమోటా



ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కూరగాయల ధరలు కొండెక్కాయి. పలు కూరగాయల ధరలు నాలుగు రోజులుగా అమాంతం రెట్టింపయ్యాయి. పచ్చి మిర్చి కిలో ధర రూ.100 నుంచి 120లకు చేరింది. క్యారెట్, టమోటా ధరలు కూడా రూ.100కు చేరువలో ఉన్నాయి. ఆకాశాన్ని అంటిన ధరలతో వినియోగదారులు లబోదిబోమంటు న్నారు. మరో నెల రోజులు ఇవే ధరలు కొనసాగుతాయని వ్యాపారులు చెబుతున్నారు.

కూరగాయల ధరలు ఒక్కసారిగా ఆకాశాన్ని అంటాయి. మిర్చి, టమోటా, క్యారెట్, బెండ, దొండ, బంగాళాదుంపల ధరలు నాలుగు రోజుల వ్యవధిలో రెట్టింపు కావటం ఇందుకు నిదర్శనం. ముఖ్యంగా టమోటా, క్యారెట్, మిర్చి ధరలు పెరిగిపోతుండటం ప్రజలను ఆందోళనకు గురి చేస్తోంది. గతంలో రూ.500 తీసుకొని ▶ 2లో

కూరగాయలు	ప్రస్తుత ధర (రూ..)
మిర్చి	120
టమోటా	80
క్యారెట్	70
వంకాయ	70
బెండ	44
దొండ	30
బీట్‌రూట్	45



బోటులో ప్రయాణిస్తున్న మంత్రులు సురేష్, అంబటి రాంబాబు

నిర్వాసితులందరికీ పరిహారం ఇస్తాం

- నాలుగు నెలల్లో వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి నీళ్లిస్తాం
- రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు

3లో ▲

'డెవలప్‌మెంట్ సొసైటీ'కి ఆర్థిక ఆమోదం

మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్‌బాబు వెల్లడి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు వైద్య కళాశాల అభివృద్ధి సొసైటీకి రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు నుంచి ఆర్థిక ఆమోదం లభించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ సుధాకర్‌బాబు తెలిపారు. ఒంగోలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గా నియమితులైన నేపథ్యంలో ఆయన రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు డాక్టర్ ఎస్‌వివిఎల్ నరసింహంను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పలు విషయాలను డిఎంఇ దృష్టికి ప్రిన్సిపల్ తెచ్చారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ రాజమణి, డాక్టర్ తిరుమలరావు పాల్గొన్నారు.

కొండెక్కిన కూరగాయలు

(మొదటిపేజీ తరువాయి)

రైతుబజార్/ప్రధాన మార్కెట్‌కి వెళితే ఐదు, ఆరు రకాల కూరగాయలు వచ్చేవి. ప్రస్తుతం పెరిగిన ధరలతో చిన్న పాలిథిన్ కవర్‌కి కూడా కూర గాయలు రావటం లేదని విని యోగదారులు వాపోతున్నారు.

అధిక వర్షాలే పెరుగుదలకు కారణం

టమోటా, మిర్చి, క్యారెట్ వంటి కూరగాయలు చిత్తూరు జిల్లా మదనపల్లి, పలమనేరు, కడప జిల్లా మైదుకూరు నుంచి జిల్లాకు వస్తుంటాయి. ఇటీవల కాలంలో మదనపల్లి, పలమనేరు, కడప జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలకు పంట తీవ్రంగా నష్టపోయింది. కోత కోసే సమయంలో వర్షాలు పడటంతో పంట మొత్తం నీటిపాలైంది. మళ్ళీ రైతులు టమోటా, క్యారెట్, మిర్చి వేసి పంట చేతికి రావటానికి నెల రోజుల సమయం పట్టనుంది. మరో నెల రోజుల పాటు ధరలు ఇదేవిధంగా కొనసాగుతాయని వ్యాపారులు చెబుతున్నారు.

అల్లం కిలో రూ.300

గత పదేళ్ళలో ఎన్నడూ లేనివిధంగా అల్లం ధర పరుగులు పెడుతోంది. గత నెల వరకు కిలో రూ.40 నుంచి రూ.70 ఉంటే ధర ప్రస్తుతం 300 రూపాయలకు చేరుకుంది.

ఇప్పట్లో తగ్గేలా కనిపించట్లేదు

జి.శ్రీనివాసులు, హోల్‌సేల్ వ్యాపారి

కూరగాయల ధరలు ఇప్పట్లో తగ్గే సూచనలు కనిపించటం లేదు. మదనపల్లి, మైదుకూరు, పలమనేరులో కురిసిన వర్షాలకు టమోటా, మిర్చి, క్యారెట్ పంటలు దెబ్బతిన్నాయి. మరో నెల రోజులకు పంట చేతికి రాదు. అప్పటివరకు ఇవే ధరలు కొనసాగే అవకాశాలున్నాయి.

గడువులోపు రెవెన్యూ సమస్యల పరిష్కారం

కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రెవెన్యూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్.దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. భూసేకరణ, రెవెన్యూ అంశాలపై ఆర్డీవోలు, తహశీల్దార్లతో మంగళవారం ఆయన ప్రకాశం భవనంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారంపై మరింత శ్రద్ధ పెట్టాలన్నారు. పెండింగ్ లో ఉన్న చుక్కల భూముల కేసులను త్వరగా పరిష్క రించాలని ఆదేశించారు. అర్హులైన వారిని ఓటర్ల జాబితాలో చేర్చేలా స్పెషల్ డ్రైవ్ నిర్వహిం చాలన్నారు. ఓటర్ల నమోదులో లింగ నిష్పత్తితో పాటు ఈపి నిష్పత్తి కూడా మెరుగ్గా ఉండేలా దృష్టి పెట్టాలన్నారు. సమావేశంలో జెసి కె.శ్రీని వాసులు, డిఆర్ఒ ఆర్. శ్రీలత, ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు, కనిగిరి ఆర్డీవో అజయ్ కుమార్, ఎస్‌డిపిలు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

ప్రకటన

ప్రకాశం జిల్లా, అద్దంకి మండలం, అద్దంకి కాపురస్తురాలు, శ్రీనివాసరావు గారి కుమార్తె అద్దేటి ఉమామహేశ్వరి నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నాక్లైంట్ అయిన అద్దేటి ఉమామహేశ్వరి గారు దక్షిణ అద్దంకి గ్రామ సర్వేనెంబర్ 111/1A1A లో 123.33 చదరపు గజముల స్థలము కలదు. సదరు స్థలమునకు మొదటగా చనిపోయిన భరతుల సూర్యనారాయణ గారి వారసులైన కుమారుడు గురుమూర్తి ,వెంకట సుబ్బయ్య, సత్యనారాయణ మరియు శ్రీరామమూర్తి, దస్తావేజు నెంబరు 2996/2010 S.R.O ., అద్దంకి, ద్వారా అమ్మబడి తద్వారా చివరకు నా క్లైంట్ అయిన అద్దేటి ఉమామహేశ్వర గారికి దస్తావేజు నెంబరు 7413/2022S.R.O.,అద్దంకి ద్వారా సంక్రమించి నది. కావున యావన్మందికి తెలియ జేయునది ఏమనగా, సదరు భరతుల సూర్య నారాయణ గారు ఉన్న యెడల వారికి గాని, మరియు వారి వారసులు ఇంకెవరైనా ఉన్నా గాని, వారికి ఏమైనా అక్షేపణలు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన వారం రోజులలో తెలియపరచవలసినదిగా తెలియజేయడమైనది, లేనియెడల సదరు భరతుల సూర్యనారాయణ జీవించి లేదని, మరియు పై తెలిపిన వారు తప్ప మిగతా వారసులు కూడా లేరని భావించబడును.

అద్దంకి.
తేది: 27.06.2023.

ఇట్లు
శ్రీ తెల్లప్రోలు క్రిష్ణయ్య
అడ్వకేట్, అద్దంకి

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన నర్రా వెంకట సుశీలమ్మ భర్త వెంకటేశ్వర్లు, సోమరాజుపల్లి గ్రామము, శింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా అనువారు నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు ఈ క్రింది ప్రకటన ఇవ్వడమైనది.

నా క్లయింట్ కె. రాజుపాలెం గ్రామము, ఉలవపాడు మండలము, ప్రస్తుతము శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా నందు గ్రామము సర్వే నెం. 135/1లో య.2-50 సెంట్లు వ్యవసాయ భూమి డాక్యుమెంటు నెం. 1829/1999, యస్.ఆర్.ఓ. శింగరాయకొండ మరియు సర్వే నెం. 136లో య.0-50 సెంట్లు డాక్యుమెంటు నెం. 1147/1997 మరియు సర్వే నెం. 135/3 లో య.2-50 సెంట్లు డాక్యుమెంటు నెం. 2262/1997 ద్వారా కొనుగోలు చేసుకొని, ఆమె స్వాధీనానుభవములో వున్నారు. నా క్లయింటు సదరు డాక్యుమెంటులను జెరాక్స్ తీయించుటకు ఒంగోలులోని కోర్టు సెంటర్ నకు వచ్చి జెరాక్స్ తీసుకొని ఆటోలో పోవుచుండగా సదరు ఒరిజనల్ డాక్యుమెంట్లు తేది 23.06.2023న పోయినవి. దరిమిలా నా క్లయింటు ఎంత వెతికిననూ సదరు డాక్యుమెంట్లు కనిపించలేదు. కావున పై పేర్కొన్న డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలియచేయగలరు. సదరు డాక్యుమెంట్లును ఉపయోగించి ఎవరికైనా ఎటువంటి లావాదేవీలు జరిపిన యెడల అవి నా క్లయింటును బద్దపరచజాలవు.

స్థలం: ఒంగోలు
తేది: 26-06-2023.

టి.నాగేశ్వరి,
న్యాయవాది ఎ బ్లాక్,
రూమ్ నెం.14, న్యాయవాది సదన్,
జిల్లా కోర్టు ప్రాంగణం, ఒంగోలు,
ప్రకాశం జిల్లా

దస్తావేజులు పోయినవి

కొరిశపాడు మండలం, దైవాలరావూరు గ్రామానికి చెందిన పిన్నింటి సురేష్ బాబు తండ్రి హనుమంతరావు చెందిన స్థలం దస్తావేజులు అద్దంకి బస్ స్టాండ్ లో ఒంగోలు వెళ్ళుటకు బస్సు కోసం వేచి ఉన్న సమయంలో డాక్యుమెంట్ నెంబర్ 7152/2006 S.R.O ఒంగోలులో రిజిస్టర్ చేయబడినవి పోయినవి. ఈ స్థలం దస్తావేజులు దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియపరచ గలరని మనవి.

ఇట్లు
పిన్నింటి సురేష్‌బాబు తండ్రి హనుమంతరావు,
దైవాలరావూరు గ్రామం,
కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా,
సెల్ నెంబరు : 8374647777

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO 200/2019

గద్దల పోలేరాజు .. వాది

వర్సస్

షేక్ రహమతుల్లా .. ప్రతివాది

To

షేక్ రహమతుల్లా తండ్రి పీరావలి,
వయస్సు 50 సంవత్సరాలు, ముస్లిం,
కొంగలవీడు రోడ్డు, గిద్దలూరు గ్రామం,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రొంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 30-06-2023వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయం గా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకొనేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 27-06-2023

ఇట్లు
శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్,
శ్రీ బి.డి గిరి.
వాది పరం అడ్వకేట్స్,
గిద్దలూరు.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No: 43/2020

Between

కంజుల జయమ్మ ......వాది

మరియు

నార్నే కిషోర్ ..... ప్రతివాది

టు

నార్నేకిషోర్ తండ్రి చెంచురామయ్య
వయసు 51 సం,హిందూ బిజినెస్ గ్రామం ,
ఆలకూరపాడు గ్రామం ,టంగుటూరు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో కోర్టు వారు నీకు అనేక పర్యాయములు నోటీసులు పంపగా నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నావు కావున శ్రీ కోర్టు వారు నీకు నోటీసు నిమిత్తం తేదీ 05-07-2023 నకు వాయిదా వేసి ఉన్నారు కావున ఆరోజు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై తెలిపిన కోర్టులో నీవు స్వయంగా గాని లేదా నీ ఏజెంట్ ద్వారా గాని హాజరై సంజాయిషీ తెలుపుకొనవలెను లేనిచో కోర్టు వారు కేసును నీ పరోక్షమున తీర్మానించ బడునని తెలియపరచడమైనది

ఇట్లు
మేకల రామ్మూర్తి
అడ్వకేట్,ఒంగోలు

గ్రామ పంచాయతీ కార్యాలయం - మర్లపాడు

టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా

ఆర్.ఓ.సి.నెం:03/2023 **టెండర్ ప్రకటన** తేది : 26-06-2023

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం మర్లపాడు గ్రామ పంచాయతీ నందు 2023 - 2024 సంవత్సరమునకు తేది 01-07-2023 నుండి 30-06-2024 వరకు కాంట్రాక్ట్ పద్ధతిపై పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. మర్లపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 30-06-2023 ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గంటల వరకు మర్లపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు,నిబంధనలకు లోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలుకు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పనివివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	టర్న్ కాక్	01-07-2023 నుండి 30-06-2024 వరకు	1	రూ 100
2.	స్వీపర్	01-07-2023 నుండి 30-06-2024 వరకు	1	రూ 100
3.	ఎలక్ట్రీషియన్	01-07-2023 నుండి 30-06-2024 వరకు	1	రూ 100

షరతులు : 1. కాంట్రాక్టు ఒక సంవత్సర కాలం అనగా తేది 01-07-2023 నుండి తేది 30-06-2024 వరకు మాత్రమే అమలులో ఉండును.
2.గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.
3.పని సంతృప్తికరముగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దుచేయు అధికారం గ్రామపంచాయతీ వారికి కలదు.

సం/- షేక్ జబీనా , పంచాయతీ కార్యదర్శి
మర్లపాడు గ్రామ పంచాయతీ,
టంగుటూరు మండలం, ప్రకాశంజిల్లా

గ్రామ పంచాయతీ కార్యాలయం - కారుమంచి.

టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా

ఆర్.ఓ.సి.నెం:03/2023 **టెండర్ ప్రకటన** తేది : 25-06-2023

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం కారుమంచి గ్రామ పంచాయతీ నందు 2023 - 2024 సంవత్సరమునకు తేది 01-07-2023 నుండి 30-06-2024 వరకు కాంట్రాక్ట్ పద్ధతిపై పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. కారుమంచి గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 28-06-2023 ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గంటల వరకు కారుమంచి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు,నిబంధనలకు లోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలుకు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పనివివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	టర్న్‌కాక్	01-07-2023 నుండి 30-06-2024 వరకు	1	రూ 100
2.	స్వీపర్	01-07-2023 నుండి 30-06-2024 వరకు	1	రూ 100

షరతులు : 1.కాంట్రాక్టు ఒక సంవత్సర కాలం అనగా తేది 01-07-2023 నుండి తేది 30-06-2024 వరకు మాత్రమే అమలులో ఉండును.
2.గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.
3.పని సంతృప్తికరముగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దుచేయు అధికారం గ్రామపంచాయతీ వారికి కలదు.

సం/- పి.శ్యామ్ సుందర్, I/C పంచాయతీ కార్యదర్శి
కారుమంచి గ్రామ పంచాయతీ,
టంగుటూరు మండలం, ప్రకాశంజిల్లా

గ్రామ పంచాయతీ కార్యాలయం - ఎం. నిడమలూరు

టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా

ఆర్.ఓ.సి.నెం:04/2023 **టెండర్ ప్రకటన** తేది : 26-06-2023

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం ఎం. నిడమలూరు గ్రామ పంచాయతీ నందు 2023 - 2024 సంవత్సరమునకు తేది 01-07-2023 నుండి 30-06-2024 వరకు కాంట్రాక్ట్ పద్ధతిపై పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఎం.నిడమలూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 30-06-2023 ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గంటల వరకు ఎం.నిడమలూరు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు,నిబంధనలకు లోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలుకు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పనివివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	టర్న్‌కాక్	01-07-2023 నుండి 30-06-2024 వరకు	3	రూ 100
2.	స్వీపర్	01-07-2023 నుండి 30-06-2024 వరకు	1	రూ 100

షరతులు : 1. కాంట్రాక్టు ఒక సంవత్సర కాలం అనగా తేది 01-07-2023 నుండి తేది 30-06-2024 వరకు మాత్రమే అమలులో ఉండును.
2. గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును. 3.పని సంతృప్తికరముగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దుచేయు అధికారం గ్రామపంచాయతీ వారికికలదు.

సం/- బూరగ సుబ్బాయమ్మ, పంచాయతీ కార్యదర్శి
ఎం.నిడమలూరు గ్రామ పంచాయతీ,
టంగుటూరు మండలం, ప్రకాశంజిల్లా

గ్రామ పంచాయతీ కార్యాలయం - కాకుటూరివారిపాలెం.

టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా

ఆర్.ఓ.సి.నెం:03/2023 **టెండర్ ప్రకటన** తేది : 26-06-2023

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం, కాకుటూరివారిపాలెం గ్రామ పంచాయతీ నందు 2023 - 2024 సంవత్సరమునకు తేది 01-07-2023 నుండి 30-06-2024 వరకు కాంట్రాక్ట్ పద్ధతిపై పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. కాకుటూరివారిపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 30-06-2023 ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గంటల వరకు కాకుటూరివారిపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు,నిబంధనలకు లోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలుకు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పనివివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	టర్న్‌కాక్	01-07-2023 నుండి 30-06-2024 వరకు	1	రూ 100
2.	స్వీపర్	01-07-2023 నుండి 30-06-2024 వరకు	1	రూ 100

షరతులు : 1.కాంట్రాక్టు ఒక సంవత్సర కాలం అనగా తేది 01-07-2023 నుండి తేది 30-06-2024 వరకు మాత్రమే అమలులో ఉండును.
2.గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.
3.పని సంతృప్తికరముగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దుచేయు అధికారం గ్రామపంచాయతీ వారికి కలదు.

సం/- పంచాయతీ కార్యదర్శి
కాకుటూరివారిపాలెం గ్రామ పంచాయతీ,
టంగుటూరు మండలం, ప్రకాశంజిల్లా

నిర్వాసితులందరికీ పరిహారం ఇస్తాం

- నాలుగు నెలల్లో వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి నీళ్లిస్తాం
- ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు
- రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు



సొరంగంలో నుంచి వస్తున్న మంత్రుల కాన్వాయ్



. మంత్రులను సన్మానిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

'వెలిగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులందరికీ పరిహారం ఇస్తాం. నాలుగు నెలల్లో వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి.. నీళ్లిస్తాం' అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. మంగళవారం ఆయన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌తో కలిసి శ్రీశైలంలో తొలుత దైవ దర్శనం చేసుకొని అనంతరం స్టీమర్ ద్వారా కృష్ణానదిలో ప్రయాణించి కొల్లంవాగు వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి సొరంగ మార్గం ద్వారా 19 కిలోమీటర్లు కారులో ప్రయాణించి కొత్తూరు దగ్గరకు వచ్చారు. ఇప్పటిదాకా సొరంగ మార్గం ద్వారా అధికారులు ప్రయాణించారు తప్ప మంత్రులేవరూ ప్రయాణించలేదు. ఇదే మొదటిసారి. పెద్దదోర్నాలలోని వెలుగొండ ప్రాజెక్టు గెస్ట్‌హౌస్‌లో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ కీర్తిశేషులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞంలో భాగంగా వెలుగొండ ప్రాజెక్టును శంకుస్థాపన చేశారన్నారు. ఆయన కలలను ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నెరవేరుస్తున్నారని తెలిపారు. ఆరు నూరైన నాలుగు నెలల్లో ప్రాజెక్టును పూర్తి చేసి రైతాంగానికి నీరందిస్తామని తెలిపారు. రెండు గ్రామాలకే కాదని, ప్రాజెక్టు పరిధిలోని నిర్వాసితుల గ్రామాలన్నింటికీ ఆర్‌ఆర్ ప్యాకేజీ ద్వారా పరిహారం ఇచ్చిన తర్వాతనే నీళ్లు వదులుతామని చెప్పారు. పరిహారం అందించడంలో ఏ ఒక్క కుటుంబాన్నీ నిర్లక్ష్యం చేయమన్నారు. ఈ పాటికే మొదటి టన్నెల్ పనులు పూర్తైనట్లు చెప్పారు. రెండో టన్నెల్ 1.2 కిమీ పూర్తి చేయాల్సి ఉందన్నారు. నాలుగు నెలల్లో పూర్తి చేసి రైతాంగానికి నీరందిస్తామన్నారు. ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 33 మండలాలకు తాగునీరు, సాగునీరు అందించేందుకు ఈ ప్రాజెక్టు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నిత్యం నీటి ఇబ్బందులతో అల్లాడుతున్న మార్కాపురం డివిజన్‌కు మరింత ఉపయోగకరమైందన్నారు. ప్రతిపక్షాలు చెప్పే మాటలు నమ్మవద్దని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో కంటే మా ప్రభుత్వ హయాంలోనే ప్రాజెక్టుకు అధిక నిధులు కేటాయించామని, వేగవంతంగా పనులు నిర్వహించామని చెప్పారు. ప్రాజెక్టులను పూర్తి చేసి రైతాంగానికి నీళ్లు వదిలిన తర్వాతనే ఎన్నికలకు వెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, వైసిపి యువనేత ఆదిమూలపు విశాల్, ఈఎన్‌సి సీఈ మురళీధర్‌రెడ్డి, ఎస్‌ఈ అబుత్ ఆలీం, సబ్ కలెక్టర్ సేతు మాధవన్, ఏఎంసి ఛైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైసిపి నాయకులు గుమ్మా యల్లష్, గంటా గురువారెడ్డి, సర్పంచ్ యక్కంటి వెంకటేశ్వరరెడ్డి, గాలెయ్య, డీఈ, ఏఈలు పాల్గొన్నారు.

మంత్రులకు ఘన సన్మానం

వెలిగొండ ప్రాజెక్టులో జరుగుతున్న పనులను పరిశీలించేందుకు వచ్చిన రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌లను పెద్దదోర్నాల మండలంలోని వెలుగొండ ప్రాజెక్టు కొత్తూరు వద్ద మంగళవారం గంటావానిపల్లి సర్పంచ్ యక్కంటి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వెలుగొండ ప్రాజెక్టు ప్రగతి పత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో వైసిపి యువనేత ఆదిమూలపు విశాల్, ఈఎన్‌సి సీఈ మురళీధర్‌రెడ్డి, ఎస్‌ఈ అబుత్ ఆలీం, సబ్ కలెక్టర్ సేతు మాధవన్, ఏఎంసి ఛైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైసిపి నాయకులు గుమ్మా యల్లష్, గంటా గురువారెడ్డి, గాలెయ్య తదితరులు పాల్గొన్నారు.

విత్తన దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి- అద్దంకి

రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని తహశీల్దారు సుబ్బారెడ్డి హెచ్చరించారు. రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు పట్టణంలోని విత్తన దుకాణాల్లో మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ కొర్రపాటి వెంకటకష్ణ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు విక్రయిస్తే సంబంధిత దుకాణ యాజమానిపై 420 కేసు నమోదు చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెకరట ఆదిలక్ష్మి, ఎఇఒ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

చెరుకుపల్లి : రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా వాటి తయారీ తేదీ, మొలక శాతాన్ని పరిశీలించి తగు రసీదులను పొందాలని రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు అక్తర్ హుస్సేన్ తెలిపారు. చెరుకుపల్లిలోని విత్తనాల షాపులను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలు అమ్మే దుకాణదారులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఒ బాలాజీ గంగాధర్ పాల్గొన్నారు. **సంతమాగులూరు :** మండల పరిధిలోనిఒ పుట్టా వారి పాలెం అడ్డరోడ్డు జంక్షన్ వద్ద ఉన్న లక్ష్మీ వెంకటేశ్వర సీడ్స్ దుకాణాన్ని ఎఒ లావణ్య మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సర్టిఫికెట్ లేని రూ. 4,13,760 విలువైన విత్తనాల అమ్మకాన్ని నిలుపుదల చేశారు. అనంతరం ప్రమీల సీడ్స్ దుకాణాన్ని తనిఖీ చేసి అనుమతి లేకుండా విక్రయిస్తున్న రూ. 43 వేల విలువైన విత్తనాల అమ్మకాన్ని నిలుపుదల చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ప్రశాంతి, ఎస్‌ఐ శివకుమార్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సంఘీభావ నిధి సేకరణ

ప్రజాశక్తి-సిఎస్.పురం

పోలవరం పాదయాత్రకు సంఘీభావ నిధిని సిపిఎం నాయకులు మంగళవారం సేకరించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు దుకాణం యజమానులను కలసి పాదయాత్ర గురించి వివరించి విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఊసా వెంకటేశ్వర్లు, ఎస్.తిరుపతిరెడ్డి, రత్నం పాల్గొన్నారు.

బావిలో పడి యువకుడు మృతి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

ఆరుబయట ముగ్గురు మిత్రులు మద్యం తాగుతున్నారు. అదే సమయంలో సెబ్ అధికారులు అటు వైపు వచ్చారు. వారిని చూసి ముగ్గురు మిత్రులు పరుగులు తీశారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు బావిలో పడి ఓ యువకుడు మృతిచెందాడు. ఘటన మండల కేంద్రమైన కొనకొనమిట్లలో చోటు చేసుకుంది. అందిన సమాచారం ప్రకారం.. మండల పరిధిలోని తువ్వపాడు గ్రామానికి చెందిన మందలపు రాజశేఖర్‌రెడ్డి(30), కేసరి సురేష్, యక్కంటి వెంకటేశ్వర్లు కొనకొనమిట్ల వచ్చి మద్యం ప్రభుత్వ మద్యం దుకాణం సమీపంలో మద్యం తాగుతున్నారు. ఈ క్రమంలో పొదిలికి చెందిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు వాహనానికి సైరన్ వేసుకొని అటువైపు వచ్చారు. దీంతో మద్యం తాగుతున్న వారు హడావుడిగా తలో దిక్కు పరిగెత్తారు. ఈ క్రమంలో రాజశేఖర్‌రెడ్డి పాడుబడిన బావిలో ప్రమాదవశాత్తు పడిపోయాడు. రాజశేఖర్‌రెడ్డి ఇంటి రాకపోవడంతో ఆయన స్నేహితులు, కుటుంబ సభ్యులు కలిసి వెతికారు. చివరకూ పాడుబడిన బావిలో మృతదేహాన్ని గుర్తించారు.



మృతిచెందిన రాజవేఖర్‌రెడ్డి

అనంతరం బావి నుంచి మృతదేహాన్ని బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం పొదిలి వైద్యశాలకు తరలించే క్రమంలో బంధువులు రాజశేఖర్‌రెడ్డి మృతిపట్ల అనుమానం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మృతుడి మిత్రుడు సురేష్ పెట్టిన మెసేజ్ బయట పడింది. దీంతో సురేష్ రాజశేఖర్‌రెడ్డి మృతికి కారణం అని బంధువులు ఎస్‌ఐ కె.దీపికకు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పొదిలి వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు ఎస్‌ఐ కె.దీపిక కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : మోపిదేవి

ప్రజాశక్తి - నిజాంపట్నం

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు తెలిపారు. మండల కేంద్రమైన నిజాంపట్నంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోపిదేవి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం అయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు, జడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య, డిసిఎంఎస్ ఛైర్మన్ మదన్, ఎంపిటిసి నాజర్ ఖాన్, వాసుదేవ, ఎంపిడిఒ ఎన్.నాగలక్ష్మి, సర్పంచి పోలేరమ్మ, సెక్రెటరీ అజయ్ కుమార్ పాల్గొన్నారు.



గడప గడపకూలోమ ఎంపీ మోపిదేవి

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మండల పరిధిలోని నాగరాజుపల్లి గ్రామంలో పేకాట శిబిరంపై దాడులు నిర్వహించి ఏడుగురు జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ కమలాకర్ తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ. 4,720 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎఎస్‌ఐలు షేక్ సైదా, షేక్ బాషా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భట్టిప్రోలు(అమతలూరు) : మండల పరిధిలోని మూల్పూరు గ్రామానికి చెందిన బందెల సుజాత అనారోగ్యం తో మతి చెందింది. ఈ విషయం గురించి సమాచారం అందుకున్న పల్లెకొన గ్రామానికి చెందిన గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి షాలేం రాజ్ మతురాలి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయాన్ని మంగళవారం అందజేశారు. సంస్థ సభ్యులు యాన్నం సురేష్ చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

తహశీల్దారుగా ఉమారాణి

అర్ధవీడు : అర్ధవీడు తహశీల్దారుగా పదాల ఉమారాణి బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దారును ఎంపిపి మేడూరు వెంకట్రావు, రైతు కన్వీనర్ మునగాల వెంకట్ రెడ్డి, అర్ధవీడు సర్పంచి వసంతమ్మ, టిడిపి నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. శాలువాతో సన్మానించారు.

నేటి నుంచి 'గడపగడపకూ'

చెరుకుపల్లి : చెరుకుపల్లి గ్రామంలో నేటి నుంచి గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్ర మంలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు పాల్గొంటారని ఆయన తెలిపారు. మండల పరిధిలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు.

200 మందికి వైద్యపరీక్షలు

మేదరమెట్ల : మండల పరిధిలోని పమిడిపాడు ఒంగోలు కిమ్స్ హాస్టల్ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిమ్స్ వైద్యుడు డాక్టర్ బైపనేని రామాంజనేయులు ఆధ్వర్యంలో 200 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. కంటిలో శుక్లాలు, పొరలు ఉన్న 35 మందికి ఆపరేషన్ల నిమిత్తం కిమ్స్ హాస్పిటల్ కు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో రావి శ్రీధర్, సమన్వయకర్త తాళ్లూరి రామాంజనేయులు, పాల్గొన్నారు.



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ఇంకొల్లు రూరల్ : రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 30న విజయవాడలో నిర్వహిస్తున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు కోరారు. మహా ధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా, వడ్డీ రాయితీ, మద్దతు ధరలు, సాగునీటి ప్రాజెక్టుల ఏర్పాటు, ఉచిత విద్యుత్, కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నాలో రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కందిమళ్ళ రామకోటేశ్వరరావు, ఆదెయ్య, భానుప్రసాద్, రైతులు పాల్గొన్నారు.



శ్రీఆపదుద్ధారక కోదండ రామస్వామి దేవాలయం

28న ఆలయ ప్రతిష్టాపన

ప్రజాశక్తి - పంగులూరు

మండల పరిధిలోని తూర్పు తక్కెళ్ళపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆపదుద్ధారక కోదండరామస్వామి ఆలయ ప్రతిష్టాపన మహోత్సవం ఈ నెల 28న నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు తెలిపారు. తూర్పు తక్కెళ్ళపాడు గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజల సహకారం, శ్రీమాన్ శ్రీమద్ దద్దంకి తిరుమల శ్రీశైల నాథన్ అయ్యవారు, అలవేల్ మంగ తాయార్ల దివ్య దంపతుల మంగళ శాసనాలు, గ్రామ యువత, రామాలయ ట్రస్ట్, శ్రీమాన్ శ్రీమద్ ధ్దంకి తిరుమల శ్రీనివాస నసింహ తాతాచార్యుల అయ్య గారు, సీతాలక్ష్మి మరియు అయ్యవార్ల గారి సహోదరుల ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీమాన్ బందావనం ఆదిత్య నసింహచార్యుల వారి సమర్ద నిర్వ హణలో ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆలయ ప్రతిష్టాపన మహోత్సవాలు ఈనెల 24 నుంచి 28 వరకూ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా అన్న సమారాధన, శ్రీ ఆపదోద్ధారక కోదండరామస్వామి ధ్రువ కళ్యాణ, శాంతి కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి -అద్దంకి

అద్దంకిలోని కట్టా రామకోటి శ్వరరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ వి. మోహనరావు ఓ ప్రకటనలో తెలిపారు. బిఎ, బికామ్ కంప్యూటర్స్, బిఎస్‌సి, ఎంపిసి, ఎంపిసి ఎస్, బిజెడ్‌సి గ్రూపులు అందుబాటులో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు వచ్చేనెల 5లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కళాశాలలో ఇంగ్లీష్ మీడియం, ల్యాబ్, జెకెసి ద్వారా శిక్షణ, డిజిటల్ పద్ధతిలో బోధన అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. విశాలమైన గ్రంథాలయం, క్రీడా స్థలం, వ్యాయమశాల, పూర్తిస్థాయి పరికరాలతో ప్రయోగశాలలు అందుబాటులో ఉన్నాయన్నారు. జాతీయ సేవా పథకం, ఆర్‌ఓ వాటర్ ప్లాంట్, ఉపకార వేతనాలు, కెరీర్ గైడెన్స్ ద్వారా ఉద్యోగ అవకాశాలు తదితర సదుపాయాలు ఉన్నట్లు తెలిపారు. అనుభవం, డాక్టరేట్ కలిగిన వారిచే ఉత్తమ బోధన అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

దాతలకు సన్మానం

ప్రజాశక్తి - చీరాల

స్థానిక సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాల అభివృద్ధికి ప్రతి ఏటా సహకరిస్తున్న ఎన్నారై, దాతలను మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా గత పదేళ్లగా కళాశాల విద్యార్థులకు అన్నదానానికి సహకరిస్తున్న దాతలు దారా శ్యాంసుధాకర్, సుదీప్తి దంపతులను కళాశాల అధ్యాపక బందం సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సునీత, జయశీలరావు, ఎజ్రా, పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నిందితులను అరెస్టు చేయాలని నిరసన

ప్రజాశక్తి -చీరాల

బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం రాజోలు గ్రామంలో విద్యార్థి అమర్‌నాథ్‌పై పెట్రోలు పోసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని డిమాండ్ చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ తహశీల్దారు కార్యాలయం వద్ద దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమర్‌నాథ్ కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. అనంతరం తహశీల్దారు ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ నజీర్, షేక్ సాధిక్,షేక్ జిలాని బాషా,షేక్ బుజ్జి,అబ్దుల్ ఖాదర్, కుమార్, నాగయ్య, సింగయ్య, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య

ప్రజాశక్తి- బాపట్ల

పెంచిన విద్యుత్ బిల్లులు తగ్గించాలని కోరుతూ ఈనెల 30న కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య అన్నారు. నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ బాపట్లలోని ఉప్పరపాలెం, మూడో వార్డు రాజీవ్ గాంధీ కాలనీ ప్రాంతాల్లో మంగళవారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలపై అధిక భారం మోపుతున్నట్లు తెలిపారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు చేస్తే విద్యుత్ వినియోగదారులపై మరింత ఆర్థిక భారం పడుతుందన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్న కేంద్ర,. రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు నిరసనగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన నిరసన కార్యక్రమానికి ప్రజలు పెద్దఎతున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కష్ణమోహన్ ,నాయకులు కె.నాగేశ్వరరావు ,సుభాషిణి, శరత్, రాజు, వెంక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గంగయ్య

వ్యవసాయానికి అధిక రుణాలు

బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా




మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత కల్పిస్తూ అత్యధిక రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టరు పి.రంజిత్ బాషా తెలిపారు. జిల్లాస్థాయి బ్యాంకర్ల సమన్వయ కమిటీ సమావేశం కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత ప్రాంతాలు బాపట్ల జిల్లాలో అధికంగా ఉన్నందున రైతులకు రుణ సదుపాయం కల్పించాలన్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో రూ. 3,595 కోట్లు, రబీ సీజన్ లో రూ 2,498 కోట్లు, దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలు రూ 2,981 కోట్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగాల అభివృద్ధికి రూ 854 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యాలు నిర్దేశించినట్లు తెలిపారు. విద్యారంగానికి రూ.53 కోట్లు, గహనిర్మాణ రంగానికి రూ.218 కోట్లు, సామాజిక రంగాల అభివద్ధికి రూ 13 కోట్లు, ఇతర రంగాలకు రూ.648 కోట్లు రుణాలు ఇస్తామన్నారు. ప్రాధాన్యత లేని రంగాలకు రూ. 1,242 కోట్లు ఖర్చు చేయాలని లక్ష్యాలు నిర్దేశించు కున్నామన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.11,860 కోట్లు రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. వివిధ రంగాల అభివద్ధికి గత ఆర్థిక సంవత్సరంలో రూ 12,397 కోట్లు రుణాలు ఇచ్చినట్లు కలెక్టరు తెలిపారు. బ్యాంకులు లక్ష్యాలు చేరుకోవడంలో 138.59 శాతం పురోగతి సాధించామన్నారు. ఈ సమావేశంలో ఎల్‌డిఎం శివకష్ణ, ఆర్‌బిఐ ఎల్‌డిఒ నాగప్రవీణ్,డిసిసి కన్వీనర్ డి.శంకర్రావు, నాబార్డు డిడిఎం శరత్, జిల్లా అధికారులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ హాస్టళ్లను ప్రారంభించాలి

ఎంపీ మోపిదేవికి ఎస్ఎఫ్ఐ నాయకుల వినతి

ప్రజాశక్తి - రేపల్లె



మోపిదేవికి వినతి పత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

రేపల్లె నియోజవర్గ పరిధిలోని నగరం, నిజాంపట్నంలోని బీసీ హాస్టళ్లను ప్రారంభించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి. మనోజ్ కుమార్ బి. ఆర్య మాట్లాడుతూ 2019 కరోనా సమయంలో మూసివేసిన హాస్టళ్లను నేటి వరకు ప్రారంభించలేదన్నారు. నిజాంపట్నం తీర ప్రాంతంలో అధికంగా మత్స్యకార కుటుంబాలు నివసిస్తున్నాయని తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లిన సమయంలో 10 నుంచి 15 రోజులపాటు సముద్రంలోనే ఉంటారని తెలిపారు. ఆ సమయంలో వారి పిల్లలు హాస్టల్లో ఉండి చదువుకుంటారన్నారు. తీర ప్రాంత విద్యార్థులకు ఆసరాగా ఉన్న హాస్టలను గత మూడు ఏళ్లగా ప్రారంభించకపోవడం దారుణమన్నారు. ఐదు కిలోమీటర్ల పరిధిలో విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వబోమని అధికారులు చెప్పడం సిగ్గుచేటు అని తెలిపారు. కరోనా తర్వాత ప్రజల జీవన ఆర్థిక పరిస్థితులు మరింత దిగజారడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో వలస వెళ్లే కుటుంబాలు పెరిగాయన్నారు. ఈ తరుణంలో విద్యార్థుల పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు. తల్లిదండ్రులు కష్టపడిన తమ కష్టం పిల్లలు పడకూడదని ఉద్దేశంతో చదువుకోడానికి ఆసరాగా ఉన్న హాస్టల్ మూసివేస్తే ఎస్ఎఫ్ఐ చూస్తూ ఊరు కోదన్నారు. వెంటనే హాస్టళ్లను ప్రారంభించి అడ్మిషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సూర్య ప్రకాష్, నాయకులు హేమ మాధవి తదితరులు పాల్గొన్నారు.



జేసీకి ఫిర్యాదు చేస్తున్న మాజీ మంత్రి పాలేటి రామారావు

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

జేసీకి మాజీ మంత్రి పాలేటి రామారావు ఫిర్యాదు

ప్రజాశక్తి-చీరాల

కుందేరుపై ఆక్రమ నిర్మాణాలు చేపడు తున్నారని, అది . కారులు ఆక్రణ దారులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు కోరారు. కుందేరులో అక్రమ నిర్మాణాలపై స్పందన కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ శ్రీధర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా, ప్రభుత్వ నిధులు మంజూరు కాకుండా నిర్మాణాలు ఎలా చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. మురుగు నీటి పారుదల వనరులను ఆక్రమిం చడం వల్ల భవిష్యత్తులో వరద ప్రమాదం ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో స్పందించిన జేసి శ్రీధర్ డ్రైనేజీ, పంచాయతీరాజ్ శాఖ అధి కారులను పిలిపించి విచారిం చారు. నిధులు ఎవరు మంజూరు చేశారు, అను మతులు ఎవరు ఇచ్చారు, నీటిపారుదల వనరులలో నిర్మాణాలు ఎలా చేస్తున్నారనే పూర్తి వివరాలతో వచ్చేనెల 3 లోపు నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

అభివృద్ధి పనులు పరిశీలన

ప్రజాశక్తి- చీరాల



డ్రైనేజీ కాలవను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కరణం బలరాం

చీరాల పట్టణంలో నిర్వహిస్తున్న పలు అభివద్ధి పనులను ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి మంగళ వారం పరిశీలిం చారు. తొలుత స్వర్ణ గేటు సమీపంలో మూడవ రైల్వే ట్రాక్ నిర్మాణాన్ని పరిశీలి ంచారు. అనంతరం పైపులైను మరియు డ్రైనేజీ నిర్మాణ పనులను పరి శీలించారు. అనంతరం దండుబాట రోడ్డు నుండి ఈపురిపాలెం స్ట్రెయిట్ గట్టు కాలువ వరకు మురుగునీరు పారుదలకు చేపట్టిన కాలువ పూడిక పనులు లను ఆయన పరిశీలించారు. వర్షాకాలం నేపథ్యంలో డ్రైనేజీ పనులు త్వరగా పూర్తిచేసి మురుగు నీరుపారుదలకు ఎలాంటి అంతరాయం కలగకుండా వేగవంతంగా పూడిక పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, డిఇ ఐసయ్య,ఎలక్ట్రికల్ ఏడీ శ్రీనివాసులు,రైల్వే డిపార్ట్మెంట్ ఎఇ మోహన్,దాగూర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణాత్మక బోధనతో ఉత్తమ ఫలితాలు

'సన్‌షైన్' కరస్పాండెంట్ వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-పొదిలి

విద్యార్థుల భవిష్యత్తును దష్టిలో ఉంచుకొని విద్యారంగంలో నిర్మాణాత్మక బోధనతో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని స్థానిక సన్ షైన్ స్కూల్ కరస్పాండెంట్ సూరా వెంకటేశ్వర రెడ్డి అన్నారు. పొదిలి పట్టణంలో విశాలమైన తరగతి గదులలో ఎటువంటి శబ్ద కాలుష్యం లేని ప్రశాంత వాతావరణంలో నడపబడుచున్న ఏకైక విద్యాసంస్థ తమదే అన్నారు. ఏడాది పదవతరగతి పరీక్ష ఫలితాల్లో తమ విద్యార్థులు ఎన్.భాగ్యశ్రీ, ఐ వైష్ణవి, పి శ్రావణి, ఎస్‌కె రేష్మాలు 584, 578, 565, 550 మార్కులు సాధించారన్నారు. సిహెచ్ జీవన సాయి, బి జ్యోతి, ఎన్ వి అజయ్ నారాయణ, బి.తేజ మనోహర్, ఆర్ పూర్ణాదేశ్వరి, డి ప్రశాంత్ రెడ్డి, పి సంతోష్ రెడ్డి, ఎల్.వి. కృష్ణారెడ్డి, పీవీ సత్య, కే అంజలీలు 546, 545, 536, 533, 531, 531, 528, 524, 505, 503 మెరుగైన ఫలితాలతో 100కి 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు.



ఈ ఏడాది నుండి చిన్న పిల్లల కోసం నూతనంగా టిఓటిఎస్ స్కూల్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలి పారు. అంతేకాక గణితము, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీలతో పాటు రీజనింగ్, జనరల్ నాలెడ్జ్ సంబంధిత ప్రత్యేక క్లాసులు నిర్వ హిస్తున్నామని వివరించారు. తద్వారా గ్రామీణ విద్యార్థులకు బెనిఫిట్స్ కోర్సులు అందించడం ద్వారా సివిల్స్ మెడికల్ ఒలంపియాడ్ వంటి ప్రతిష్టాత్మక పోటీ పరీక్షలకు పునాదిని పాఠశాల స్థాయి నుంచే అందిస్తున్నట్లు వివరించారు. నూతనంగా ఏసి క్యాంపస్ కూడా ప్రారంభించినట్లు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో 'వీరిశెట్టి' విప్లవం

కళాశాల కరస్పాండెంట్ నాగప్రసాద్

ప్రజాశక్తి-పొదిలి



ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో తమ సంస్థ విప్లవాత్మక విజయాలు సాధిస్తూ.. విద్యార్థుల ఉన్నత స్థితికి విశేషంగా కషి చేస్తున్నామని కళాశాల డైరెక్టర్ బి నాగప్రసాద్ తెలిపారు. ఏడాది ఇంటర్ ఫలితాల్లో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి మంచి మార్కులతో వన్ నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్ష ఫలితాల్లో ఎం దింపుల్ 470కి గాను 464 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడవ స్థానం, సీనియర్ ఇంటర్ విభాగంలో సయ్యద్ షమి 1000కి 980 మార్కులు సాధించి కళాశాల పేరు ప్రతిష్టలు ఇనుమడింప చేశారన్నారు. గతంలో తమ విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే మంచి నాణ్యమైన విద్యను అనుభవజ్ఞులైన అధ్యాపకులచే అందిస్తున్నామని తెలిపారు. ఇంటర్ విద్యతో పాటు ఎంసెట్ కోచింగ్‌లో ప్రత్యేక శిక్షణ ఇచ్చి భవిష్యత్తులో ఇంజనీరింగ్ మెడికల్ విభాగంలో మంచి సీట్లు సాధించేందుకు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే విధంగా కృషి చేస్తున్నామని వివరించారు.

29న సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పనులకు ఈ నెల 29న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు స్థానిక వైసిపి నాయకులు తెలిపారు. మంగళవారం స్థానిక వైయస్సార్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో పాల్గొన్న వైసిపి నాయకులు మాట్లాడుతూ శంకుస్థాపన సందర్భంగా విశ్వనాథపురంలో వైఎస్ఆర్ విగ్రహం నుండి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేపై ఆరోపణలు చేసే వారికి ముందుంది ముసళ్ల పండుగ అంటూ వైసిపి నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి వైసిపి నాయకులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, మండల పట్టణ పార్టీ కన్వీనర్‌లు దుగ్గెంపూడి బ్రహ్మారెడ్డి, ఎస్‌కె నూర్జాహాన్ బేగం, నగర పంచాయతీ బిసిసెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాసులు, కల్లం సుబ్బారెడ్డి, జి శ్రీను, రాములవీడు శ్రీను, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు మస్తాన్‌వలీ పాల్గొన్నారు.

సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు

మాంటిస్సోరి కరస్పాండెంట్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-పొదిలి



క్రమశిక్షణ సాధారణ విద్యార్థులతో అసాధారణ విజయాలు సాధిస్తున్నామని మాంటిస్సోరి స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసరావు తెలిపారు. వ్యవసాయం, చేతి వత్తులు, చిరు వ్యాపారాల మీద ఆధారపడి నిరంతరం పరుగులు తీసే తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించే స్థితిలో లేరని, అయినప్పటికీ వారి ఆశయాల సాధన కోసం తాము అంకితభావంతో పనిచేస్తూ పిల్లలకు తగిన శ్రద్ధతో విద్యాధ బోధన చేయడంలో ముందున్నామన్నారు. విద్యా వ్యవస్థ కోవిడ్ ప్రభావంతో ఇప్పుడిప్పుడే కోలుకొని కుదుటపడుతోందని, దాని తర్వాత పరిణామాలు తమ రంగానికి సవాల్‌గా మారాయన్నారు. అంకితభావంతో కూడిన తమ ఉపాధ్యాయులు అనుసరిస్తున్న విద్యా విధానాలు, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ వహిస్తూ వారి ఉన్నతికి నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. విద్య వ్యాపారంగా కాకుండా ఉన్నత విలువలు తెలియజేసే విధంగా, విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా భవిష్యత్తు తీర్చిదిద్దుతున్నామని వివరించారు. ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో వరుస విజయాలతో ప్రభంజనం సృష్టించిన తమ విద్యార్థులు కారం శెట్టి తేజస్విని,షేక్ ఆఫ్రిన్ సూఫియా, ఓబులశెట్టి వెంకట లక్ష్మీ శ్రావణి, అన్నా శతి, వడ్డే హర్షిత, గోగినేని తిరుమల, ఉప్పుటూరి స్నేహిత్‌లు వరుసగా 588, 586, 584, 563, 562, 543, 538 మార్కులతో మంచి ఫలితాలు సాధించినందుకు గర్విస్తున్నామన్నారు. ప్రాథమిక విద్య నుండి అబాకస్ మరియు ప్లే-వేవ్ టీచింగ్ మెథడ్స్ అమలు చేస్తున్నామని వివరించారు. జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించే దిశగా సిలబస్, ఐఐటి - మెడికల్ ఫౌండేషన్‌లో ప్రత్యేక ప్రణాళికతో శిక్షణ ఇస్తున్నామన్నారు. చేతి రాత మెరుగుదలకు, కమ్యూనికేషన్స్ స్కిల్స్ అభివద్ధికి ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. రోజురోజుకూ మారుతున్న ఆధునిక ప్రపంచానికి అనుగుణంగా డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్ మరియు సైన్స్ ల్యాబ్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు.

తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఫీజులో రాయితీ

సాయి హైస్కూల్ కరస్పాండెంట్ భరత్

ప్రజాశక్తి-పొదిలి

'సొంత లాభం కొంత మాని పొరుగు వాడికి సహాయపడవోయ్.' అన్న గురజాడ సూక్తిని ఆచరణలో పెడుతూ తమ పాఠశాలలో పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి దోహదడపడుతున్నామని శ్రీ సాయి హైస్కూల్ కరస్పాండెంట్ ఆర్‌విఎన్ భరత్ అన్నారు. గత 32 సంవత్సరాలుగా తమ పాఠశాల ఈ విషయంలో ఎంతో కషి చేస్తుందని తెలిపారు. సొంత భవనాలలో విశాలమైన తరగతి గదుల్లో విద్యాబోధన చేస్తున్నామన్నారు. ప్రశాంతమైన ఆవరణలో ఆట స్థలం, నర్సరీ నుండి ప్లే వే పద్ధతిలో విద్యాబోధన తమ ప్రత్యేకత అన్నారు. యాజమాన్యం నిరంతర పర్యవేక్షణలో అధునాతన ల్యాబొరేటరీలు ప్రత్యేక గ్రంథాలయ వసతి, క్రీడల్లో భాగంగా యోగా, డాన్స్‌ల ప్రత్యేక్ష శిక్షణ ఇస్తున్నామన్నారు. మాథ్స్ మరియు స్పోకెన్ ఇంగ్లీష్ పట్ల విద్యార్థులలో భయాన్ని తొలగించేందుకు ప్రత్యేక క్లాసులు ఏర్పాటు చేశామని వివరించారు. తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఫీజుల్లో అత్యధిక రాయితీ ఇస్తున్నామని తెలిపారు. నర్సరీ విద్యార్థులకు ఇంటిని మైమరిపించే విధంగా వసతులు కల్పించామన్నారు. దూర ప్రాంత విద్యార్థులకు వ్యాన్ మరియు బస్సు పాస్ సౌకర్యం, వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక కౌన్సిలింగ్ మరియు వ్యక్తిగత శ్రద్ధతో బోధన చేస్తున్నామన్నారు. వారాంతపు పరీక్ష నిర్వహించి ఎప్పటికప్పుడు విద్యార్థుల పురోగతిని తల్లిదండ్రులు తెలియజేస్తూ వారి సలహాలు సూచనల మేరకు విద్యార్థుల భవిష్యత్తుకు మంచి పునాదులు వేస్తున్నామని వివరించారు.

అనుమతి లేకుండా విత్తనాలు అమ్మితే చర్యలు

మార్కాపురం వ్యవసాయ సహాయ సంచాలకులు రమాదేవి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ప్రభుత్వ అనుమతి లేని విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు అమ్మితే చర్యలు తప్పవని మార్కాపురం వ్యవసాయ సహాయ సంచాలకులు రమాదేవి హెచ్చరించారు. మంగళవారం స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయ ఆవరణంలో పట్టణ, మండల పరిధిలోని పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్స్, సీడ్స్ వ్యాపార దుకాణదారులకు, డీలర్లకు పురుగుమందులు, విత్తనాలు, ఎరువులు చట్టాలపై ప్రత్యేక అవగాహన సదస్సు వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏడిఏ రమాదేవి మాట్లాడారు. కార్యక్రమంలో విత్తనాల దుకాణాల యజమానులు, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

విలీనం పట్ల హర్షం

ప్రజాశక్తి-పామూరు

మండలంలోని నుచ్చుపొద సచివాలయ పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాలను పామూరు సెక్టార్‌లో విలీనం చేస్తూ అంగన్వాడీ జిల్లా స్థాయి ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకోవడం పట్ల కనిగిరి మాజీ ఎంపిపి ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. వగ్గంపల్లి సెక్టార్లో విలీనం చేసిన అంగన్వాడి సెంటర్లను పామూరు సెక్టార్ లోకి కలపడం పట్ల అంగన్‌వాడీ కార్యకర్తలు అధికారులకు, దారపనేనికి కతజ్ఞతలు తెలిపారు.

తల్లిదండ్రులు విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవాలి

ప్రజాశక్తి-దర్శి

విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాభ్యాసంలో పిల్లల పట్ల శ్రద్ధ తీసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హసీనాబాను అన్నారు. మంగళవారం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. మండలంలోని పోతవరం ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులతో ప్రధానోపాధ్యాయులు ధనిరెడ్డి వెంకటరెడ్డి సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కార్యక్రమాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అమ్మకానికి వచ్చిన పొగాకు బేళ్లు 791

ప్రజాశక్తి-కొండపి

కొండపి పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం నాడు అమ్మకానికి వచ్చిన పొగాకు బేళ్లు 791 ఉన్నాయని వేలం నిర్వహణాధికారి ఎస్.రామారావు తెలిపారు. వేలం కేంద్రానికి కామేపల్లి, పచ్చవ గ్రామానికి చెందిన రైతులు 791 బేళ్లను అమ్మకానికి ఉంచారు. అందులో 730 బేళ్లు కొనుగోలు చేయగా మిగిలిన 61 బేళ్లు వివిధ కారణాల చేత ఇంటికి తిరుగుముఖం పట్టాయి. అత్యధిక ధర రూ.245, అత్యల్ప ధర రూ.157, సరాసరి ధర రూ.234.26 పలికిందన్నారు.



బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

దద్దనాల గిరిజనగూడెంలో బడిబాట ర్యాలీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండలంలోని వీరభద్రపురం, దద్దనాల గిరిజన గూడెంలో షార్ప్ సంస్థ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ స్కూల్ అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక గురించి తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బయన్న, ఎంఆండ్ఈ భాగ్యలక్ష్మి, ఏపిఎం మరియబాబు, సిఎఫ్‌సి అంకయ్య, విటిడిఏ ప్రెసిడెంట్ నాగన్న పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

ప్రజాశక్తి-పెద్దారవీడు

మండలంలోని గొబ్బూరులోని ఎన్ఎస్ అగ్రికల్చర్ కాలేజ్‌లో రైతులకు, కాలేజ్ విద్యార్థులకు ఎన్ఎస్ అగ్రికల్చర్ కాలేజ్ తరపున అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అనంతపురం రీసెర్చ్ స్టేషన్ నుండి డాక్టర్ మహాదేవరెడ్డి, అగ్రికల్చర్ కాలేజ్ మహానంది నుండి అసోసియేట్ ప్రొఫెసర్ మల్లేశ్వర్‌రెడ్డి, పెద్దారవీడు మండల వ్యవసాయశాఖ అధికారి కె.బుజ్జిబాయి పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితుల పోరాటానికి అండ

సిపిఎం నియోజకవర్గ కార్యదర్శి రంగారావు

ప్రజాశక్తి-దర్శి

పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు 2013 భూచట్టం ప్రకారం పునరావాసం, నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ పోరాడుతున్న పేదలకు సిపిఎం అండగా ఉంటుందని ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు అన్నారు. మంగళవారం దర్శి పట్టణంలోని సాయి నగర్‌లో సిపిఎం శాఖ కార్యదర్శి పొట్లూరి పుల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన కరపత్రాలు ఆవిష్కరించారు. పాదయాత్ర నిర్వాహణకు రూ.7300 వసూలు చేసి పంపినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, సందు వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, నారాయణమ్మ, యోగయ్య, ఏసుబాబు, మోషే, లక్ష్మయ్య పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

అనాథగా మారిన కుమారుడు

ప్రజాశక్తి-ముండ్లమూరు

ముండ్లమూరులో ఉపాధి కూలి పనులకు వెళ్లి గుండెపోటుతో మహిళా కూలీ మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గుడిపాటి పిచ్చావతి (45) రోజులాగానే మంగళవారం కూడా ఉపాధి పనులకి వెళ్ళింది. పనులు చేస్తుండగా గుండెలో నొప్పిగా ఉందంటూ చెట్టు కిందకు వెళ్లి కూర్చుంది. తోటి కూలీలు హుటాహుటిన ముండ్లమూరు ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. రెండు సంవత్సరాల క్రితం భర్త సుబ్బారావు ఒంగోలులో రైలు ప్రమాదంలో మృతిచెందగా ఏడాది క్రితం పెద్ద కుమారుడు సురేంద్ర ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం పిచ్చావతి మతిచెందడంతో చిన్న కుమారుడు తరుణ్ ప్రస్తుతం ఆదర్శ్ పాఠశాలలో పదోతరగతి చదువుతున్నాడు. తల్లి మృతితో తరుణ్ అనాథగా మిగిలాడు.



పిచ్చావతి (ఫైల్)

వైసీపీ కొండపి అభ్యర్థి అశోక్‌బాబే..

వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమృతపాణి

ప్రజాశక్తి-శింగరాయకొండ

కొండపి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వరికూటి అశోక్‌బాబేనని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వరికూటి అమతపాణి అన్నారు. మంగళవారం కలికివాయి గ్రామానికి వచ్చిన ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపి నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో వైసీపీ సీటుకు వరికూటి అశోక్‌బాబును నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తనకు స్వయంగా చెప్పారన్నారు. కొందరు సీటు కోసం మరికొందరు పెత్తనం కోసం ఇక్కడ అలజడి సష్టిస్తున్నారని, ఇప్పటికే అధిష్టానం మూడుసార్లు పిలిచి మాట్లాడటం జరిగిందని, ఇంకొకసారి అలా చేస్తే వారిపై చర్యలు కూడా ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో పొన్నలూరు జడ్‌పిటిసి పల్నాటి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న డాక్టర్ అమృతపాణి

కలికివాయిలో 'గడపగడపకూ..'

శింగరాయకొండ మండలంలోని కలికివాయి గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం మొదలైంది. కార్యక్రమానికి కొండపి వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు హాజరై.. మాట్లాడారు. తెలుగుదేశం పార్టీకి కొండపి నియోజకవర్గ సీటు అడిగేవాళ్లు ఎవరూ లేరని, అదే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సీటు డిమాండ్ ఉందన్నారు. నియోజకవర్గంలో అభివద్ధిపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. గడపగడపకు రావాలంటూ ఎమ్మెల్యే స్వామికి ఆహ్వానించారు. యువగళం పాదయాత్రకు వస్తున్న లోకేష్‌కు చెంబులతో స్వాగతం పలుకుతామని, ఆపే దమ్ము ఎవరికీ ఉందో రావాలన్నారు. కార్యక్రమంలో వరికూటి లక్ష్మి, సర్పంచ్ చిడిపూడి వెంకటరత్నం, ఎంపిటిసి ఉల్పి అరుణ, వైఎస్ఎంపిపి సామంతుల రవికుమార్‌రెడ్డి, యన్నా బత్తిన వెంకటేశ్వరరావు, గౌరవరపు నాగేశ్వర్‌రెడ్డి, గుండవరపు శ్రీహరిరెడ్డి పాల్గొన్నారు.

మహిళల భద్రత మన కర్తవ్యం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మహిళల భద్రత కర్తవ్యమని యర్రగొండపాలెం ఎస్ఐ జి.కోటయ్య తెలిపారు. మంగళవారం యర్రగొండపాలెంలోని పోలీస్ స్టేషన్‌లో మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలపై జరుగుతున్న అరాచకాలు, మానభంగాలు, వరకట్న వేధింపులు, మొదలగు వాటిపై మహిళా పోలీసులు ఎప్పటికప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో గమనిస్తూ వాటిని నియంత్రించడానికి మన కషి ఎంతో అవసరమన్నారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరి సెల్ ఫోన్ నందు దిశ ఆప్ డౌన్‌లోడ్ చేయించి.. నేరాలను అదుపు చేయడంలో మహిళా పోలీసు పాత్ర కీలకమన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎవరైనా నాటు సారా తయారు చేసిన, విక్రయించిన, పేకాట, జూదం, చోరీలు జరిగిన వెంటనే సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో మహిళా పోలీసులు పాల్గొన్నారు.

సురక్షను సద్వినియోగం చేసుకోవాలి: బుర్రా

ప్రజాశక్తి-కనిగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జులై 1 నుంచి నెలరోజులపాటు నిర్వహించనున్న జగన్న సురక్ష పథకం కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ తెలియజేశారు. మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ప్రజలకు అవసరమైన అన్నిరకాల సర్టిఫికెట్లు అధికారులు మంజూరు చేయటం జరుగుతుందని తెలిపారు. సాంకేతిక కారణాల వలన నిలిచిన పథకాలు, ఆగిన పనులను సరిదిద్ది ప్రయోజనం చేకూర్చటం జరుగుతుందన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్,ఎంపిపి దంతులూరి ప్రకాశం, వైసీపీ నాయకులు సంగు సుబ్బారెడ్డి, ఎస్.రంగనాయకులరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నోడల్ ఆఫీసర్ సామయ్య

కార్మికులకు ఇబ్బందుల్లేకుండా చూడాలి

పిఎఫ్ కార్యాలయం నోడల్ ఆఫీసర్ సామయ్య

ప్రజాశక్తి-శింగరాయకొండ

అన్ని రకాల పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులకు యాజమాన్యాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా పిఎఫ్ కార్యాలయం నోడల్ ఆఫీసర్ ఎం సామయ్య అన్నారు. మంగళవారం పెరల్ డిస్టలరీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమలకు వచ్చే కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కెవైసిని ఆధార్ లింకుతో పాటు యుఎఎన్‌ని అనుసంధానం చేసుకోవాలన్నారు. దీని ద్వారా కార్మికులకు పిఎఫ్ విషయంలో ఎప్పటికప్పుడు చూసుకునే విధంగా ఉంటుందన్నారు. యాజమాన్యాలు కూడా డిజిటల్ సంతకంతో పాటు ఓనర్ షిప్ ఫామ్ 5ఎను ఆన్లైన్ ఉంచాలన్నారు. గతంలోకీ, ఇప్పుడికీ చాలా తేడాలు ఉన్నాయని వివరించారు. కార్మికులు మరణిస్తే ఏడు రోజుల్లో పూర్తిస్థాయి నగదు వస్తుందన్నారు. గతంలో నెలలు పట్టేదని, ఇప్పుడు వెంటనే వస్తున్నాయని ఆయన ఈ సందర్భంగా వివరించారు. పెరల్ డిస్టర్లీ జరిగిన ఈ సమావేశంలో దేవిశ్రీ ఫుడ్స్, సాగర్ గ్రంధి ఎక్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, బికె ట్రిషింగ్ కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మత్తులో జీవితం నాశనం చేసుకోవద్దు

ప్రజాశక్తి-గిద్దలూరు

యువత మత్తు పదార్థాలకు బానిసై మీ బంగారు జీవితాన్ని పాడుచేసుకోవద్దని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.దేవేందర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాలవ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఆదర్శ బి.ఈ. డి. కాలేజ్ నందు గల బాలికల గిరిజన గురుకుల పాఠశాల నందు జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఏ.తిరుమల ప్రసాద్, ఎం.పిచ్చయ్య యాదవ్, వి.వి.ఎన్ సుధీర్ కుమార్, బిలావత్ నాయక్, పాఠశాల ప్రిన్సిపల్ బి.వెంకటేష్ నాయక్, పారా లీగల్ వాలంటీర్ మధుసూదనరావు పాల్గొన్నారు.

నకిలీ పత్తి విత్తనాలు కొనొద్దు

ప్రజాశక్తి-దర్శి

రైతులు నకిలీ పత్తి విత్తనాలు కొని మోసపోవద్దని మండల వ్యవసాయాధికారి బాలక్రిష్ణనాయక్ అన్నారు. మంగళవారం స్థానిక దర్శిలోని పలు షాపులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి విత్తనాలు రకరకాల పేర్లతో మార్కెట్‌లోకి వస్తున్నాయని, నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దన్నారు. ఇతర ప్రాంతాలలో కూడా తక్కువ ధరలకు నకిలీ విత్తనాలు అమ్ముతున్నారని, బిల్లులు తీసుకొని షాపుల వద్దనే కొనాలన్నారు. గుంటూరు జిల్లా రెడ్డిలింతల, వినుకొండ ప్రాంతాలలో విత్తనాలు అమ్ముతున్నారని, వాటికి బిల్లులు లేకుండా కొనవద్దన్నారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-పిసిపల్లి

మండలంలోని నేరేడుపల్లిలోని పేద విద్యార్థులకు మంగళవారం పలకలు, నోట్‌పుస్తకాలు, పెన్నులను రైల్వేగార్డ్ చంద్రయ్య పంపిణీ చేశారు. విజయవాడకు చెందిన రైల్వేగార్డ్ ఎల్.వెంకటేశ్వర్లు అందజేసిన ఆర్థిక సహకారంతో నేరేడుపల్లిలోని దళిత పేటలలోని ఇంటింటికి వెళ్ళి సుమారు 100 మంది పేద విద్యార్థులకు అందజేశారు. ఎంఇఓ-2 ఆర్.శ్రీనివాసులు, నేరేడుపల్లి సర్పంచి పల్లా మల్లికార్జున అభినందించారు. నేరేడుపల్లికి చెందిన చాగంరెడ్డి మాలకొండయ్య దివాకరపురంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు రూ.10 వేల విలువ చేసే మసూరా బియ్యాన్ని అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు సిహెచ్.అరుణ తెలిపారు. మాలకొండయ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పెదఒరిమడుగు ఉపాధ్యాయులు స్వర్ణ రమణయ్య, ఎంఇఓ ఆర్.శ్రీనివాసులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-దర్శి

స్థానిక కురిచేడ్ రోడ్‌లోని షిర్డీ సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ పూసల చిన్నయ్య సతీమణి కీర్తిశేషులు సుశీల వర్ధంతి సందర్భంగా అన్నదానంతో పాటు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. వద్దిశెట్టి శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

భూగర్భ జలాలను కాపాడుకోవాలి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

భూగర్భ జలాలను కాపాడుకోవాలని జలశక్తి అభియాన్ కేంద్ర బంద సభ్యులు మిని ఆఫ్ ట్రైబల్ అఫైర్ సెంట్రల్ డైరెక్టర్ మనోజ్ భావన తెలిపారు. అమత్ సరోవర్ పథకం కింద ఎంపికైన నాగులుప్పలపాడు, పోతవరం గ్రామాల్లోని ఊర చెరువులను డ్వామా పీడీ శీనారెడ్డితో కలిసి కేంద్ర బంద సభ్యులు మంగళవారం పరిశీలించారు. అమత్ సరోవర్ కింద ఎంపికైన చెరువుల అభివద్ధి, ప్రజలకు ఉపయోగపడుతున్న తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. చెరువులకు నీటి వనరుల రాబడి, వినియోగం తదితర అంశాలను పరిశీలించారు.



వాటర్ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

అనంతరం గ్రామస్తులతో మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో భూగర్భ జలాలను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. భవిష్యత్‌లో నీటి వినియోగం గురించి ప్రజలతో చర్చించారు. అనంతరం నాగులుప్పలపాడులో అమత్ సరోవర్ కింద అమలువుతున్న వాటర్ ప్లాంట్‌ను పరిశీలించారు. సంక్షేమ పథకాలు, లబ్ధిదారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర భూగర్భ జలవనరుల జియాలజిస్టు పి. యాదయ్య, ఏపీడీ వెంకటస్వామి, ఎంపిడిఒ జయమణి, ఎపిఒ రవి కుమార్, టెక్నికల్ అసిస్టెంట్లు ,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

మండల పరిధిలోని పావులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నాగండ్ల ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు రోటరీ క్లబ్ ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ వారి ఆధ్వర్యంలో బుధవారం సైకిళ్ల పంపిణీ చేశారు. రోటరీ జిల్లా 3150 గవర్నర్ తాళ్ల రాజశేఖరరెడ్డి సహకారంతో పులఖండం బద్రిరెడ్డి, సోమేపల్లి రామమోహనరావు ఆర్థిక సహకారంతో సైకిళ్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు భవనం అంజిరెడ్డి, కార్యదర్శి కరి కమలేశ్వరరావు, సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బద్రిరెడ్డి, గ్రామవికాస్ జిల్లా చైర్మన్ జెట్టి వెంకటేశ్వర్లు, వీరగంధం ఆంజనేయులు, అలవల శ్రీనివాసరెడ్డి, ఇంకొల్లు మల్లేశ్వర వరప్రసాద్, ప్రధానోపాధ్యాయులు మెరిక నపల్లి సత్యనారాయణ, రామదాసు, ఉపాధ్యాయులు చిలుకూరి హనుమంతరావు, రమేష్ రెడ్డి పాల్గొన్నారు. **చీరాల :** రోటరీ క్లబ్ అందిస్తున్న సమాజ సేవలు అభినంద నీయమని ఎమ్మెల్యే కరణం బలరామకష్ణమూర్తి తెలిపారు. రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలలో భాగంగా విద్యార్థినులు సైకిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు, బాల వెంకటేశ్వరరావు, బి.హేమంత్ కుమార్, సుభాషిణి, గుర్రం రాఘవరావు, మామిడాల రాములు, వలివేటి మురళీకష్ణ, పోలుదాసు రామకష్ణ, డి.వి.సురేష్,చీరాల కష్ణమూర్తి, జివై.ప్రసాద్,రోటరీ ఇన్నర్ వీల్ సభ్యులు పాల్గొన్నారు.

క్యాంటీన్ నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చే ప్రజలకు, పోలీస్ సిబ్బంది సౌలభ్యం కోసం అల్పాహార క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో చేపట్టిన క్యాంటీన్ నిర్మాణ పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి వివిధ పనులపై వచ్చే జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బంది, అధికారులకు మరియు ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వహించే సిబ్బందికి సౌకర్యవంతంగా ఉంటూ నాణ్యమైన అల్పాహారాన్ని, భోజనాన్ని సరళమైన ధరలకు అందించే విధంగా ఈ



క్యాంటీన్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎస్‌పి

అల్పాహార క్యాంటీన్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్‌పి ప్రేమ్ కుమార్ , ఎస్‌బి ఇన్‌స్పెక్టర్‌శ్రీనివాస్, వెల్ఫేర్ ఆర్ఐ బి. శ్రీకాంత్ నాయక్, అడ్మిన్ ఆర్ఐ ఎల్.మన్మథ రావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమావేశం

ప్రజాశక్తి-వెలిగండ్ల

వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ యాప్‌లో ఒకటి, రెండు, తొమ్మిది కొత్త వర్షన్లను వెంటనే రద్దు చేయాలని అంగన్‌వాడీ ప్రాజెక్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి ముక్కు మహాలక్ష్మమ్మ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సెక్టార్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ యాప్ అంగన్‌వాడీలను అవమానించే విధంగా ఉందన్నారు. అంగన్‌వాడి టీచర్ల కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీల డిమాండ్ల సాధన కోసం వచ్చేనెల 10, 11న జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద నిర్వహిస్తున్న ధర్నాలో అంగన్‌వాడీలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం బిపిఎ సామ్యూల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆర్.మాలకొండయ్య, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

డిప్యూటీ డిఇఒ శ్రీనివాసులు

ప్రజాశక్తి- సంతమాగులూరు

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందిస్తున్నట్లు పర్చూరు డివిజన్ డిప్యూటీ డిఇఒ ఆర్. శ్రీనివాసులు తెలిపారు. మండల పరిధిలోని ఏల్చూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు దారా బాలయ్య అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ మనబడి, నాడు నేడు, అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద, జగనన్న ఆణిముత్యాలు పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువులో రాణించాలన్నారు. అనంతరం పదోతరగతి ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు పథకం ద్వారా నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ వేమవరపు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. **చెరుకుపల్లి :** ప్రభుత్వ పాఠశాలలలో విద్యాభివద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతుందని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని మండల పరిధిలోని ఆరేపల్లి మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాటూరి నాగేశ్వరరావు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుక, ఆణిముత్యాలు, అమ్మ ఒడి, నాడు



మాట్లాడుతున్న డిప్యూటీ డిఇఒ శ్రీనివాసులు

నేడు తదితర అంశాలపై ప్రభుత్వ పథకాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ పేరు బోయిన గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయుడు మరదపు కోటేశ్వరరావు, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు. **సిఎస్ పురం రూరల్ :** విద్యాభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం అభినంద నీయమని ఆర్వేపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు గువ్వల రామకష్ణ తెలిపారు. మండలంలోని ఆర్వేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థుల సహకారంతో విద్యార్థులకు రూ.10 వేల విలువైన రాత పుస్తకాలు పెన్నులు, జామెంట్రీ బాక్స్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ కె. పుల్లయ్య, వైస్ చైర్మన్ నాగేశ్వరి, పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు : కస్తూరిబా గాంధీ పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఇందిరా సుహాషిణి అధ్యక్షతన మంగళవారం తల్లిదండ్రుల కమిటీతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న నాణ్యమైన విద్యా బోధన, ప్రభుత్వ పథకాలు, వివిధ సౌకర్యాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఇందిరా సుహాషిణి మాట్లాడుతూ నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు పరుస్తున్న నాడు-నేడు, అమ్మఒడి ,జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాకానుక, ఇంగ్లీష్ మీడియంలో బోధన, జగనన్న ఆణిముత్యాలు, మౌలిక సదుపాయాల గురించి వివరించారు. ఈ సమావేశంలో విద్యా కమిటీ చైర్మన్ యోహాన్, వైస్‌చైర్మన్, కమిటీ సభ్యులు, కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **వెలిగండ్ల :** మండల పరిధిలోని ఇమ్మడిచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులతో మంగళవారం మంగళవారం. ఈ సందర్భంగా ఎంఇఒ-1 దాసు ప్రసాద్ మాట్లాడుతూ విద్యాభివద్ధికై ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న-అమ్మఒడి, జగనన్న-విద్యాకానుక, జగనన్న-గోరుముద్ద, మనబడి నాడు-నేడు పథకాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, పేరెంట్ కమిటీ అధ్యక్షుడు అల్లూరయ్య, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, పిసి సభ్యులు ముక్కు వెంకటేశ్వర రెడ్డి, సిఆర్‌పి హనోక్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-పిసిపల్లి

మండల పరిధిలోని నేరేడుపల్లి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పలకలు, రాత పుస్తకాలు, పెన్నులు రైల్వేగార్డు చంద్రయ్య మంగళవారం పంపిణీ చేశారు. విజయవాడకు చెందిన రైల్వేగార్డు ఎల్.వెంకటేశ్వర్లు ఆర్థిక సహకారంతో విద్యార్థులకు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పిసిపల్లి-2 ఎంఇఒ ఆర్.శ్రీనివాసులు, నేరేడుపల్లి సర్పంచి పల్లా మల్లికార్జున పాల్గొన్నారు. అదే విధంగా నేరేడుపల్లికి చెందిన చాగంరెడ్డి మాలకొండయ్య విద్యార్థుల సౌకర్యార్థం రూ.10వేల విలువైన మసూరా బియ్యాన్ని అందజేసినట్లు దివాకరపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.అరుణ తెలిపారు. పెదఒరిమడుగు ఉపాధ్యాయులు స్వర్ణ రమణయ్య, పిసిపల్లి-2 ఎంఇఒ ఆర్.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మఒడికి 'సర్వర్' కష్టాలు

ప్రజాశక్తి-టంగుటూరు

కొందరు వాలంటీర్ల నిర్వాకంతో అమ్మ ఒడి పథకానికి ఆదిలోనే హంసపాదు ఎదురవుతోంది. సర్వర్ల మొరాయింపు సాకుతో వాలంటీర్లు తమ విధులను అపహాస్యం చేస్తున్నారు. దీంతో ఈ ఏడాది అమ్మఒడి పథకానికి ఎందరు దూరమవుతారో అన్న ఆవేదన లబ్ధిదారులలో నెలకొంది. అమ్మ ఒడి నగదును తల్లుల ఖాతాలలోకి జమ చేసేందుకు సిఎం జగన్ బుధవారం బటన్ నొక్కనున్నారు. ఈ నేపథ్యంలో వాలంటీర్లు థంబ్ వేయించి లబ్ధిదారుల సంఖ్యను అధికారులకు నివేదిక ఇవ్వాలి. అయితే మండల పరిధిలోని కందులూరు గ్రామంలో వాలంటీర్ల తీరు దీనికి పూర్తి భిన్నంగా ఉంది. ఈ ఏడాది గ్రామంలో అమ్మ ఒడి పథకానికి 295 మంది లబ్ధిదారులు అర్హత సాధించారు. లబ్ధిదారులు వాలంటీర్లకు ఇళ్లకు వెళ్లి తమ థంబ్ వేయించుకోవాలని కోరారు. అయితే వాలంటీర్లు కనీసం ప్రయత్నం కూడా చేయకుండానే సర్వర్లు పనిచేయడం లేదు.. సచివాలయాలకు వెళ్లాలని వాలంటీర్లు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నట్లు లబ్ధిదారులు వాపోతున్నారు. మంగళవారం నాటికి థంబ్ వేయకపోతే అమ్మ ఒడి పథకం రాదేమో అన్న ఆందోళనతో లబ్ధిదారులందరూ మంగళవారం కందులూరు సచివాలయానికి పరుగులు తీశారు.

కుర్చీలు బహూకరణ

ప్రజాశక్తి- కొల్లూరు

కొల్లూరు శాఖ గ్రంథాలయానికి మాకినేని బసవ పున్నయ్య కుమారులు మాకినేని బసవ శంకర్, మాకినేని రవిశంకర్ రూ.5 వేల విలువైన కుర్చీలు బుధవారం బహూకరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు రాంబాబు, పాఠకులు పాల్గొన్నారు. **వెలిగండ్ల :** వెలిగండ్ల జడ్‌పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలకు వైసిపి బిసిసెల్ మండల అధ్యక్షుడు ఎలికా రమణయ్య తమ బాబాయ్ ఎలికా వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం 15 కుర్చీలు బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివద్ధికి తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం పాఠశాల సిబ్బంది రమణయ్యను శాలువా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు వీడ్కోలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల పరిధిలోని నిడమానూరు కూనం రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు మంగళవారం వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ అబ్దుల్ కరీం సాహెబ్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడంలో ఉపాధ్యాయుల కషి వెలకట్టలేనిదన్నారు. అనంతరం బదిలీపై వెళ్లిన పి.హరిబాబు, ప్రధానో పాధ్యాయురాలు ఈదర దేవసేన, పఠాన్ మహబూబ్ ఖాన్‌కు మెమెంటోలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న మహిళలు

తాగునీటి కోసం ధర్నా

ప్రజాశక్తి-పొదిలి

తమ గ్రామానికి ఆరు నెలలుగా సాగర్ మంచినీరు రాక అవస్థలు పడుతున్నామని మండలంలోని ఆము దాలపల్లి గ్రామస్తులు వాపోయారు. మంగళవారం గ్రామంలోని గ్రామ సచివాలయం వద్ద ఖాళీ బిందెలు, వాటర్ క్యాన్‌లతో నిరసన తెలుపుతూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గడపగడపకు కార్యక్రమం సందర్భంగా గ్రామానికి వచ్చిన శాసనసభ్యులు నాగార్జునరెడ్డికి సమస్యను తెలిపినా ఎటువంటి ప్రయోజనం లేకుండాపోయిందని మహిళలు తెలిపారు.